**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ : 17.11.2025** **సమయం : 18.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన ఉమ్రా తీర్థ యాత్రికులు కనీసం 42 మంది చనిపోయారు. వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల చొప్పున రాష్ట్ర క్యాబినెట్ ఎక్స్ గ్రేషియా ప్రకటించింది.
2. రాష్ట్ర మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ నేతృత్వంలో ఒక బృందాన్ని సౌదీ అరేబియాకు పంపించాలని కూడా మంత్రివర్గం నిర్ణయించింది.
3. 10 మంది బిఆర్ఎస్ ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల పై వచ్చే వారం కల్లా నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ను ఆదేశించింది.
4. రాష్ట్రంలో పలుచోట్ల కనీస ఉష్ణోగ్రతలు 4, 5 డిగ్రీల సెల్సియస్ మేర తగ్గవచ్చని వాతావరణ శాఖ ఎల్లో హెచ్చరిక జారీ చేసింది.

..................................................................

**BUS ACCIDENT:**

సౌదీ అరేబియాలో బదర్ – మదీనా మధ్య ముఫరహత్ అనే చోట గత అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన 43 మంది ఉమ్రా యాత్రికులు మరణించారు. సౌదీ కాలమాన ప్రకారం రాత్రి 11 గంటలకు వారు ప్రయాణిస్తున్న బస్సు డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది.. మృతుల్లో 20 మంది మహిళలు, 11 మంది పిల్లలు ఉన్నారని సమాచారం. మృతులందరూ హైదరాబాద్‌కు చెందినవారే. ప్రస్తుతం వైద్య చికిత్స

పొందుతున్న 25 ఏళ్ల యువకుడు ప్రాణాలతో బయటపడ్డాడు. సౌదీ పౌర రక్షణ బృందాలు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఆర్పాయి, అయితే మంటల తీవ్రత కారణంగా మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి, సౌదీ అరేబియాలోని భారత రాయబారి వ్యక్తిగతంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. సౌదీలో భారత రాయబారి స్థానిక అధికారులతో, తెలంగాణ ప్రభుత్వంతో సంపర్కంలో ఉన్నారు. భారత రాయబార కార్యాలయం సౌదీ హజ్, ఉమ్రా మంత్రిత్వ శాఖతో కలిసి సన్నిహితంగా పని చేస్తోంది. సౌదీ జర్మన్ హాస్పిటల్, కింగ్ ఫహద్ హాస్పిటల్, మిఖాత్ హాస్పిటల్, ప్రిన్స్ సుల్తాన్ మిలిటరీ హాస్పిటల్ లో బాధితులను చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఇలా ఉండగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో 91 79979 59754, 99129 19545 నంబర్లతో ఒక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. ప్రమాదం పూర్తి వివరాలను తెలుసుకోవడానికి ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో మరో కంట్రోల్ రూమ్‌ను కూడా ఏర్పాటు చేశారు. ఢిల్లీలోని కంట్రోల్ రూమ్‌ను 98719 99044, 99583 22143, 96437 23157 నంబర్లలో సంప్రదించవచ్చు. రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులు రియాద్‌లోని భారత రాయబార కార్యాలయంతో ప్రత్యక్ష సంప్రదింపుల్లో ఉన్నారు. ఈ బస్సు ప్రమాదంలో అనేక మంది తీర్థ యాత్రికులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి, రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని గవర్నర్ ఆదేశించారు.

NSD/Desk

**ADD BUS ACCIDENT:**

సౌదీలో జరిగిన రోడ్డు ప్రమాద పరిస్థితిని ప్రభుత్వం పర్యవేక్షిస్తోందని, బాధితుల కుటుంబంలో కనీసం ఒక సభ్యుడిని సౌదీ అరేబియాకు పంపేలా ప్రభుత్వం చూస్తుందని రాష్ట్ర ప్రభుత్వ

సంస్థలు, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. ఈ సంఘటన చాలా దురదృష్టకరం, విచారకరం అని పేర్కొన్నారు.

AGENCY

**CABINET:**

సౌదీ రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది., ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో ఇప్పుడు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరుగుతోంది. మైనారిటీ సంక్షేమ మంత్రి అజారుద్దీన్ నేతృత్వంలోని బృందాన్ని, మైనారిటీ సంక్షేమ శాఖకు చెందిన సీనియర్ అధికారిని సౌదీ అరేబియాకు పంపాలని కూడా మంత్రివర్గం నిర్ణయించిందని ఒక అధికారిక ప్రకటన తెలిపారు. సౌదీ ప్రమాదంలో మరణించిన వారి మతపరమైన ప్రకారం అంత్యక్రియలు నిర్వహించడానికి బాధిత కుటుంబం నుండి ఇద్దరు వ్యక్తులను పంపాలని కూడా నిర్ణయించింది. రాష్ట్రంలోని స్థానిక సంస్థలకు ఎన్నికల తేదీలు వెలువడే అవకాశం ఉన్నందున ఈ సమావేశం ప్రాముఖ్యతను సంతరించుకుంది.

MSL

**SC-SPEAKER:**

భారత రాష్ట్ర సమితి (BRS) నుంచి అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్‌పై విచారణను వచ్చే వారంలోగా పూర్తి చేయాలని లేదంటే కోర్టు ధిక్కారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని సుప్రీంకోర్టు ఈరోజు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఆదేశించింది. ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్. గవాయి నేతృత్వంలోని జస్టిస్ కె. వినోద్ చంద్రన్, ఎన్.వి. అంజరియాతో కూడిన ధర్మాసనం, BRS నాయకుడు కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన కోర్టు ధిక్కార పిటిషన్‌ను విచారిస్తోంది. అక్టోబర్ చివరి నాటికి అనర్హత పిటిషన్లను మూడు నెలల్లోగా తేల్చాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అసెంబ్లీ స్పీకర్ పాటించలేదని ఆయన ఆరోపించారు.

AGENCY

**పత్తి:**

రాష్ట్రంలో పత్తి కొనుగోళ్ల పురోగతిపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి G కిషన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సమీక్షించారు. హైదరాబాద్ నుంచి వివిధ జిల్లాల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన ఈ సమీక్షలో జిన్నింగ్ మిల్లుల సమస్యలపై కూడా చర్చించినట్లు అధికారులు వెల్లడించారు. కేంద్ర జౌళిశాఖ కార్యదర్శి, వ్యవసాయ కార్యదర్శి కూడా ఈ సమీక్షలో పాల్గొన్నారు. రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సమస్యలను విస్తృతంగా చర్చించారు.

పిటిసి

**PIRACY:**

అక్రమ మూవీ వెబ్‌సైట్ ఐబొమ్మ సూత్రధారి రవి నిర్వహిస్తున్న డిజిటల్ పైరసీ స్థాయిని హైదరాబాద్ పోలీసులు ఈరోజు వెల్లడించారు. 1972లో హాలీవుడ్ క్లాసిక్ 'ది గాడ్‌ఫాదర్' నుండి తాజా టాలీవుడ్ విడుదల 'ఓజీ' వరకు దాదాపు 21 వేల సినిమాలను రవి వెబ్ సైట్ లో అప్‌లోడ్ చేశాడని ఆయన ఆరోపించారు. హైదరాబాద్‌లో మీడియాతో పోలీస్ కమిషనర్ వి.సి. సజ్జనార్ మాట్లాడుతూ... భారీ పైరసీ నెట్‌వర్క్‌ను రవి నిర్వహించడమే కాకుండా, ఆన్‌లైన్ బెట్టింగ్ ప్లాట్‌ఫామ్‌లను ప్రోత్సహించాడని, ద్వంద్వ నేర వ్యవస్థను సృష్టించాడని అన్నారు. 65 మిర్రర్ వెబ్‌సైట్‌లను సృష్టించాడని, అతని హార్డ్ డిస్క్ నుండి దాదాపు 21వేల సినిమాలను పోలీసు బృందాలు స్వాధీనం చేసుకున్నాయని సిపి తెలిపారు. నిందితుడు పైరసీ ద్వారా దాదాపు 20 కోట్ల రూపాయలు ఆర్జించాడని, ఇప్పటివరకు అతని ఖాతాల నుండి 3 కోట్ల రూపాయలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని వివరించారు.

MSL

**SIRCILLA HEALTH:**

సిరిసిల్ల జిల్లాలో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకాలను, పిల్లలకు టీకా కార్యక్రమాలను ఉపయోగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ రజిత ఈరోజు ప్రజలను కోరారు.

జిల్లా ప్రధాన కార్యాలయంలో జరిగిన వివిధ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలలోపు పిల్లలందరికీ టీకాలు ఇవ్వవలసిన అవసరం ఉందని ఆమె స్పష్టం చెశారు.

**(Sound Byte – Rajitha)**

PTC/ RS

## LOK ADALAT WARANGAL :

వరంగల్ పోలీస్ కమీషనరేట్ లో ఈరోజు జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్‌లో 5 వేలకు పైగా కేసులు పరిష్కారం అయ్యాయని కమీషనర్ సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు. సైబర్ క్రైమ్ కేసులలో 89 లక్షల రూపాయలను వాపస్ చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసిందని ఆయన మీడియాకు తెలిపారు. మోటారు వాహన చట్టం కింద 2,500 కు పైగా వెయ్యికి పైగా ఎఫ్ఐఆర్ కేసులు, 1200 కు పైగా చిన్న కేసులు పరిష్కారం అయ్యాయని సన్‌ప్రీత్ సింగ్ తెలిపారు.

PTC/WGL

**WEATHER:**

రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో కనీసం ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 4 నుండి 5 డిగ్రీల సెల్సియస్ తక్కువగా ఉండే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. రాబోయే రెండు రోజులకు వాతావరణ శాఖ అధికారులు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో చలిగాలులు వీచే అవకాశం ఉందని వారు తెలిపారు. PN

**VANDE MATARA:**

మంచిర్యాలలోని మార్కెట్‌రోడ్‌లో ఈరోజు సామూహిక జాతీయ గీతం, వందేమాతరం ఆలపన జరిగింది. ఈ గీతం రూపొందించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ ఎర్రబెల్లి ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, సామాజిక కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన చెబుతూ....

**(Sound Byte – Raghunath )**

PTC/MCL